నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
శనివారం 18 , నవంబర్ 2023



## కాంగ్రెస్ గెలుస్తుంది.. ప్రజా ప్రభుత్వం వస్తుంది..




8 లో..



# లాస్ట్ ఛాన్స్... ఫస్ట్ ఛాన్స్



## అంటూ బీఆర్ ఎస్ ,కాంగ్రెస్ అభ్యర్థుల
## పోటాపోటీ ప్రచారం



2 లో..

డోర్నకల్ నియోజక వర్గంలో ఎన్నికలు ప్రతిష్టాత్మకంజకీయా దురంధుడు,మాజీ మంత్రి,సీనియర్ ఎమ్మెల్యే డియస్ రెడ్యానాయక్ కు రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. 7 సార్లు పోటీ చేసి ఆరు సార్లు శాసన సభ్యులుగా గెలిచి మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న రెడ్యానాయక్ గెలుపుతో రాజకీయ విరమణ పొందాలని పట్టుతో ఉన్నారు. డోర్నకల్ నియోజకవర్గం నుండి జనరల్ స్థానాల్లో కూడా పోటీ చేసి గెలుపొంది అప్పటి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారారు.

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్17 మేజర్ న్యూస్ (సూర్య):

## స్వేచ్ఛాయుత, ప్రశాంత పారదర్శక, వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణ ఇలా త్రిపాఠి



2 లో..

ములుగు, సూర్యప్రతినిధి
నవంబర్ 17 (మేజర్ న్యూస్)

జిల్లాలో ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు స్వేచ్ఛాయుత, ప్రశాంత, పారదర్శక వాతావరణంలో నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఖరారైనాయని, వారికి గుర్తులు కూడా కేటాయించడం జరిగిందని అన్నారు.

## నిర్దేశిత గడువులోగా ఓటర్ సమాచార
## స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య..
-పున్నెలు, శంభునిపేట ప్రాంతాల్లో ఓటర్ల స్లిప్పుల పంపిణీని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్...

2 లో..




వరంగల్ జిల్లా ప్రతినిధి
నవంబర్ 17 మేజర్ న్యూస్

(సూర్య)ఓటర్ల సమాచార స్లీప్పులను వేగవంతంగా పంపిణీ చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ పి ప్రావిణ్య ఆదేశించారు.

# లాస్ట్ ఛాన్స్..! ఫస్ట్ చాన్స్







**లాస్ట్ ఛాన్స్..!**

**ఇదేచివరి ఎన్నికలు అంటూ రెడ్యానాయక్ ప్రచారం**

**రెడ్యానాయక్ రాజకీయ ప్రస్థానం**

ఉమ్మడి మరిపెడ మండలం లోని ఉగ్గం పల్లి గ్రామంలో 1981లో సర్పంచ్ గా ఏకగ్రీవ ఎన్నికై రాజకీయ ప్రస్థానం చేశారు. అదే సంవత్సరం మరిపెడ మండల సమితి అధ్యక్షుడిగా రెడ్యానాయక్ గెలిచారు .1987 లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.1989 లో తొలిసారిగా డోర్నకల్ అసెంబ్లీ జనరల్ సిటీ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు తర్వాత వరుసగా కాంగ్రెస్ నుంచి 1994,1999, 2004, సంవత్సరంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. సీఎం వైఎస్ఆర్ క్యాబినెట్లో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2009లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు 2014లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచినా అనంతరం బీఆర్ ఎస్ లో చేరారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రానున్న 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి పోటీలో ఉండి ఇదే లాస్ట్ చాన్స్ ఎన్నికలని మరొకసారి అవకాశం ఇవ్వండి అని అభివృద్ధి, బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి తెల్పుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.రెడ్యానాయక్ గెలుపుతోనే రాజకీయాలకు స్వస్థి చెప్పాలని భావిస్తున్నారు.

**ఫస్ట్ చాన్స్...!**

**ఒక్కసారి చాన్స్ ఇవ్వండని కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రు నాయక్ ప్రచారం**

డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న డా.రాంచంద్రు నాయక్ ప్రచారంలో తనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా గెలిపించి ఒక్కసారి 'ఫస్ట్' చాన్స్ ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నారు. 2014 ఎన్నికల్లోడా.రాంచంద్రునాయక్ టిడిపి నుండి పోటీ చేసి ఓడిపోయారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ పై ఓడిపోయారు. 2023 ఎన్నికల్లో మరోమారు పోటీ కి సిద్ధమయ్యారు.ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ కి కూడా ప్రతిష్టాత్మకంగా మారాయి. నియోజకవర్గం లో అభివృద్ధి కంటే అవినీతికి ఎక్కువగా ఉందని ,కుటుంబ పాలనకు చరమ గీతం పాడాలని ప్రచారం చేస్తూ ఈ ఎన్నికల్లో తనకు ఫస్ట్ చాన్స్ ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నారు.

## స్వేచ్ఛాయుత, ప్రశాంత పారదర్శక, వాతావరణంలో ఎన్నికల నిర్వహణ



ఈనెల మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని, వీరిలో కొందరు అభ్యర్థులు అదనంగా నామినేషన్ దాఖలు చేయగా ఈ నెల 13వ తేదీన నామినేషన్ల పరిశీలన సందర్భంగా ఇద్దరి అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా లేకపోవడంతో రద్దు చేయడం జరిగిందని వివరించారు. 15వ తేదీన నామినేషన్లు ఉపసంహరణ కార్యక్రమంలో మరో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, ప్రస్తుతం 11మంది అభ్యర్థులు బరిలో నిలిచారని తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో 2 లక్షల 20వేల 886 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫారం 12డి క్రింద 80 సంవత్సరాలు పైబడ్డ, పిడబ్ల్యూడి ఓటర్లకు తీసుకున్న 169 ఓటర్లకు ఇంటి వద్ద నుండే ఓటు వేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో ముందుగా ఓటు వేసే సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటి వద్ద నుండే ఓటు వేసే సందర్భంలో అన్ని పార్టీల నాయకులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.నియోజకవర్గంలో 303 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ 30వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 4 గంటల వరకు నిర్వహించిన అనంతరం ఓటు వేసిన ఈవీఎం యంత్రాలను భారీ బందోబస్తు మధ్య డిగ్రీ కళాశాలలో రిసీవింగ్ తదుపరి కలెక్టరేట్ కు తరలించడం జరుగుతుందని వివరించారు. వచ్చే నెల మూడో తేదీన ఈవీఎం యంత్రాలను కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ప్రత్యేక హాల్లో ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికల రోజు ఈవీఎంలను ఎప్పటికప్పుడు పరిశీలించడానికి ఈసీఐఎల్ నుండి రెండు టీంలను పంపించాలని ఎన్నికల కమిషన్ కోరడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో సమగ్ర కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈనెల 15నుండి బిఎల్వోల ద్వారా ఇంటింటికి ఓటర్ సమాచార స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఓటర్ స్లిప్ లలో ఓటరు తన ఓటు హక్కును ఏ పోలింగ్ స్టేషన్కు వెళ్లి వినియోగించుకోవాలో మ్యాప్, లోకేషన్ సమగ్ర సమాచారం అందులో ఉంటుందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రజలు, వివిధ పార్టీల నాయకులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో డిపిఆర్ఓ యండి రఫిక్, జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### నిర్దేశిత గడువులోగా ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలి



శుక్రవారం కలెక్టర్ అయినవోలు మండలంలోని పున్నేలు, ఖిలా వరంగల్ మండలంలోని రంగషాయిపేట ప్రాంతాలలో ఆకస్మికంగా సందర్శించి ఇంటింటికి పంపిణీ చేస్తున్న ఓటర్ల సమాచార స్లిప్పుల ప్రక్రియను పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పున్నేలు, శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, దివ్యాంగులకు ర్యాంపులు పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కనీస సౌకర్యాలు ఉండేలా చేసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట జిడబ్ల్యుఎంసి కమిషనర్ కృష్ణారెడ్డి, డీఈ రవి కిరణ్, రెవెన్యూ అధికారులు, ఎన్నికల సిబ్బంది, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ నాయక్ చేసినఅభివృద్ధినిగడపగడపకు వెళ్లి వివరిస్తున్న గ్రామ నాయకులు



**నెల్లికుదురు నవంబర్ 17 మేజర్ న్యూస్(సూర్య)** మానుకోటలో జరిగిన అభివృద్ధి గతంలో చూసినవిధంగా ఉన్న లేదా అనేది ప్రజలు ఒకసారి ఆలోచన చేసుకోవాలని గ్రామ శాఖ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండలంలోని నైనాల గ్రామంలో శంకర్ నాయక్ సూచన మేరకు గ్రామ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కెసిఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు మనకు చేరేలాఎమ్మెల్యే శంకర్ నాయక్ఎంత కృషి చేశారో అనేదిప్రతి ఒక్కరికి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యాసంరమేష్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులుచిర్ర శ్రీనివాస్, దండంపల్లి వెంకట సాయిలు,బత్తినిఅజయ్, బత్తిని నవీన్, శివార్ల కొమురయ్య,దండం పెల్లి కొమురయ్య, ఆవుల సాయిమల్లు,యాసం వెంకన్న, పెరుమాండ్ల వీరభద్రు,యూత్ నాయకులు ఏర్పుల కిరణ్ కుమార్,ఏర్పుల సురేష్,బిక్షపతి,నగేష్ బాబు, మధు, దేవేందర్,సతీష్,సాయిలు, వెంకన్న, ఎల్లయ్య, గుట్టయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు మన ఆయుధం

**-ఓటు వేస్తాను ప్రశ్నించే హక్కును కాపాడుకుంటా**

**- ఓటు వేసి మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం**

**ఇనుగుర్తి నవంబర్ 17 మేజర్ న్యూస్( సూర్య):**





ఇనుగుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల/కళాశాల ఇనుగుర్తి లో ఎమ్మార్వో తోట.సూర్య నారాయణ, ఎంపీడీవో రవీందర్ రావు,కళాశాల ప్రిన్సిపల్ . బి.భాగ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, తాసిల్దార్ తోట సూర్య నారాయణ చేతుల మీదుగా "ఓటు హక్కు వినియోగించుకొను కార్యక్రమానికి" పచ్చ రంగు జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ, ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని"ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.వెంకయ్య సార్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వివిధ పార్టీల నుండి బిజెపి లో చేరిక



నర్సింహులపేట నవంబర్ 17 సూర్య మేజర్ న్యూస్. వివిధ పార్టీ ల నుండి బిజెపి లో చేరిక.గురువారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామం డోర్నకల్ బిజెపి భూక్య సంగీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆమె ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువకులు ఎవరికి భయపడవలసిన అవసరం లేదని మిమ్ములను ఎల్లవేళలా కంటికి రెప్పల కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రావు, మెరుగు నాగేష్, మెరుగు యాకన్న, మెరుగు వెంకన్న,మెరుగు వశిష్ట తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా రమేష్...

కేసముద్రం,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర రమేష్ ను నియమిస్తూ శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి అధ్యక్షతన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు బోడ రవికుమార్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ సెక్రెటరీ పోలెపాక నాగరాజు, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు చిట్ల సంపత్, మండల ఉపాధ్యక్షులు కల్లెం శ్రీనివాస్ రెడ్డి, ఇనుగుర్తి మండల ఎస్టీ సెల్ నాయకులు చందు, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రియాజ్ పాల్గొన్నారు.



# ఆదివాసీల సంక్షేమమే మా లక్ష్యం :

## ఏజెన్సీ గిరిజన చట్టాల అమలు

## ఎస్సీ, ఎస్టీ, బీసీ ల రాజ్యాధికారం



గంగారం మేజర్ న్యూస్ (సూర్య) నవంబర్ : తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఆదివాసీల సంక్షేమమే ధ్యేయంగా తుడుందెబ్బ ఈ సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడం జరుగుతుందని వట్టం ఉపేందర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఏ రాజకీయ పార్టీ కూడా న్యాయం చేయలేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నారు. ప్రతి రాజకీయ పార్టీ నిమ్న కులాల వారికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చి అధికారం అందగానే మర్చిపోతున్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా అగ్రవర్ణాల పెత్తనమే ఉంది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు పార్టీ పగ్గాలు చేపట్టే అవకాశం లేదు అన్నాను. అందుకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాలన్నీ ఏకమై బహుజన ముక్తి పార్టీ తరపున తెలంగాణ రాష్ట్రం లో మొత్తం 119 స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యా

# తొలిమెట్టును సమర్థవంతంగా నిర్వహించాలి

## స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య..

**కేసముద్రం,నవంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహించాలని తాళ్లపూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. తొలిమెట్టుపై తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శుక్రవారం తాల్లపూసపల్లి హైస్కూల్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ... ఉపాధ్యాయులు వృత్తి నిబద్ధతతో పనిచేసి విద్యార్థులు కనీస, అభ్యసన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు.ప్రతి తరగతి గదిలో విద్యార్థితో మాట్లాడించడం, కీలక పదాలను గుర్తింప జేయడం,పఠన కృత్యాలు నిర్వహించడం వంటివి నిర్వహించి అభ్యాసం కల్పించాలని తెలిపారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో చక్కని గుర్తింపు లభిస్తుందని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. కోట కనకయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల లోని విద్యార్థుల తొలి మెట్టు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్ మాట్లాడుతూ... పాఠశాల విద్య పూర్తయ్యేసరికి విద్యార్థులంతా ఆయా సబ్జెక్టులలో నిర్దేశించిన సామర్థ్యాలలో అభ్యసన ఫలితాలు సాధించాలని తెలిపారు.వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు మధులిక మాదిరి పాఠ్యాంశమును బోధించగా ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ నేరెళ్ల పద్మ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నాగనబోయిన వెంకటేశ్వర్లు,ఓమ సంతోష్,రాజేందర్, సత్యనారాయణ, లక్ష్మణమూర్తి, గోపాలరావు,సంధ్య, మధులిక,ప్రభాకర్, సుమలత,రాజు,శ్రీను, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఫోరం లేక వాయిదా పడిన సర్వసభ్య సమావేశం



నెల్లికుదురు నవంబర్ 17 మేజర్ న్యూస్(సూర్య) ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం యధావిధిగాశుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసినప్పటికీ ఎంపీటీసీల ఫోరంలేక శనివారానికి వాయిదా పడినట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు తెలిపారు. రేపు జరిగే సభకు మండల ఫోరం ఎంపీటీసీల ఫోరం అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని,లేనట్లయితేతగు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి,ఎంపిటిసి వాణి,ఆదూరి సుభాషిని,కదిర జగన్,ఎండి రహమాన్,సర్పంచ్లుతుల్లసంధ్య వెంకటేశ్వర్లు,వివిధ శాఖ అధికారులుతదితరులు ఉన్నారు.

# అయ్యగారిపల్లి కాంగ్రెస్ ఆరు పథకాలు గడపగడపకు ప్రచారం



**ఇనుగుర్తి నవంబర్17 మేజర్ న్యూస్ ( సూర్య):** ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఆరు పథకాలు గడపగడపకు చేరేలాగా గ్రామ అధ్యక్షుడు మామిడి జనార్ధన్ మండల కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది. గ్రామ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మీ అమూల్యమైన ఓటు మురళీ నాయక్ వేసి గెలిపించాలని కోరడం జరిగింది. శుక్రవారం మండల కేంద్రంలో అయ్యగారిపల్లి గ్రామంలో బొడ్రాయి వీధిలో మామిడి జనార్దన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ సూర్య నాయక్ అధ్యక్షతన మండల నాయకుల సారథ్యంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రతి పేద గుండెలో కాంగ్రెస్ అనే నినాదంతో చేరాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాదికుంట్ల వెంకన్న,జిల్లా సీనియర్ నాయకులు గుజునూరి బాబు రావు, మండల అధికార ప్రతినిధి మాలిశెట్టి శ్యామ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు రాజు, మండల నాయకులు చింతల అంజయ్య,కో ఆప్షన్ నెంబర్ కృష్ణమూర్తి, మాజీ వార్డ్ నెంబర్ బొల్లు కృష్ణ,యూత్ గ్రామ అధ్యక్షుడు మార్క నరేష్, మార్క సారయ్య,మార్క సూరయ్య,తోట బుచ్చయ్య, మాదికుంట్ల యాకన్న,భూక్య యాకన్న,యూత్ నాయకులు భూక్య యాకన్న,బానోత్ మహేష్,చీకటి సాయి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్న గ్యారెంటీనే లేదు

**గెలిచినా కలిసుంటారనే నమ్మకం లేదు**
**గిరిజనేతరులకు పట్టాలు ఇప్పించేది బీఆర్ఎస్ పార్టీనే**
**లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లు**
**బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యం**
**ప్రచారం తప్ప సీతక్క అభివృద్ధి చేసిందేమీ లేదు**
**కొత్తగూడ ఓటాయి ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యవతి రాథోడ్**
**సీతక్క అత్తగారి ఊరు మొండ్రాయి గూడెం లో చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి**
**సీతక్కకు టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి సవాల్**





**కొత్తగూడ, నవంబర్ 17 (మేజర్ న్యూస్ (సూర్య)** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ఓట్లు అడుగుతున్నారని, కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే గ్యారెంటీనే లేదని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచినా కలిసి ఉంటారనే నమ్మకం గాని, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో అనే గ్యారెంటీనే లేదని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే సీతక్క ప్రచార ఆర్భాటం తప్ప ములుగుకు చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల్లో విజయం సాధించగానే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వార గోదావరి జలాలను తెప్పించి గంగారం, కొత్తగూడ మండలాలను సస్యశ్యామలం చేస్తానని అన్నారు. కేవలం మూడు గంటల ద్వారా ఎకరం భూమి పారుతుందని టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 24 గంటల కరెంటు కావాలా 3 గంటల కరెంటు కావాలో ప్రజలే తేల్చుకోవాలని ఆమె అన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, బడే నాగజ్యోతిని గెలిపించి ములుగులో అభివృద్ధి బాటలు వేసుకోవాలని సూచించారు. శుక్రవారం గుడి తండా తిమ్మాపురం గుండం పల్లి గూడెం మోకాళ్ళపల్లి ఎంచగూడెం సాదిరెడ్డిపల్లి పోగుల్లపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ 20 ఏళ్లు రాజకీయంలో ఉన్న సీతక్క తన అత్తగారి ఊరైన మొండ్రాయిగూడెం కి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని సవాల్ విసిరారు. పలు రకాల హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతునారని, అసలు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్ధి ఎవరో ప్రకటించే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని దుయ్యబట్టారు. ఈనెల 30 తేదీన జరిగే ఓటింగ్లో పాల్గొని తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ రోడ్డుకు చైర్మన్ వై సతీష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్, ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దివంగత మంత్రి చందులాల్ తనయుడు అజ్మీర ధరం సింగ్, మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, పోగుళ్ల పల్లి ఎంపిటిసి బైరబోయిన సదానందం , బీ ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల శిల్ప సంపదను భావితరాలకు అందించాలి



**భూపాలపల్లి ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్ కోట గుళ్ళ లో ప్రత్యేక పూజలు**

గణపురం, నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయులు నిర్మించిన అద్భుత కట్టడాలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భూపాలపల్లి ఏఆర్ అడిషనల్ ఎస్పి వేముల శ్రీనివాస్ అన్నారు. కార్తీక తొలి శుక్రవారం నాగుల చవితి, పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్మించిన ఆలయాలను రక్షించేందుకు యువత ముందుకు రావాలని అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట ఏఆర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొంగల నగేష్ ఉన్నారు.

# మహేష్ భౌతిక కాయానికి నివాళులర్పించిన హుస్సేన్ నాయక్

**బాధిత కుటుంబాన్ని ఓదార్చిన బిజెపిఅసెంబ్లీ అభ్యర్థి......**



నెల్లికుదురు నవంబర్17 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో రామగిరి మహేష్ గుండెపోటుతో శుక్రవారం ఉదయంమృతి చెందడంతో విషయం తెలుసుకునిభారతీయ జనతా పార్టీ హుస్సేన్ నాయక్ మృతుని స్వగృహానికి వెళ్లి మహేష్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరంమృతుని కుటుంబ సభ్యులతోపాటుగా మృతుని మావయ్య టైలర్ యాదగిరిని ఓదార్చి కన్నీటి పర్యంతం అయ్యారు. బిజెపి పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అంతకుమునుపు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,మే నెల టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడుదండం పెల్లి వెంకట సాయిలు,విన్నాకుల ఉపేందర్,పెరుమాండ్ల తిలక్,బత్తిరి నవీన్,మాదరపు మధు,రామగిరి కరుణాకర్,మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు

# నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 17 (మేజర్ న్యూస్) పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ములుగు అసెంబ్లీ నియోజక వర్గ కేంద్ర ఎన్నికలసాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైక్రొ అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి, ములుగు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అంకిత్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జరగబోయో అసెంబ్లీ సాధారణ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు, మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్లు వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీంకు తగు సూచనలు చేయవచ్చిన తెలిపారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు జరిగిన సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ తరువాత ఓటరు తన ఓటు ఎవరికి వేసాననే రహస్యాన్ని బయటపెట్టకుండా చూడాలని, వారికి కేటాయించిన క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో వసతులు ఉండేలా చూడాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారిణి మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రానికి కళ్లు, చెవుల వంటి వారని, గతంలో జరిగిన ఎన్నికలలో హింసాత్మక సంఘటనలు, బెదిరింపులకు పాల్పడడం, నిర్దిష్ట అభ్యర్థికి అనుకూలంగా అసాధారణంగా అధిక ఓటింగ్ జరిగడం మొదలైన వాటి ఆధారంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్‌లు, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ, స్టిల్ ఫోటోగ్రఫీ మొదలైన వాటిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, మైక్రోఅబ్సర్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# యశస్విని రెడ్డి గెలుపు ఖాయం

**రాష్ట్రంలో కుటుంబ పాలన అంతమొందించాలి**
**పాలకుర్తి నుంచి ఎర్రబెల్లి పారిపోవాలి**
**భారత కమ్యూనిస్టు పార్టీ యశస్వినిరెడ్డి కి సంపూర్ణ మద్దతు**



**తొర్రూర్ రూరల్ (సూర్య మేజర్ నవంబర్ 17)** తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రము లోని స్థానిక పట్టణ లయన్స్ క్లబ్ లో సిపిఐ పాలకుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం లో, కుటుంబ పాలన సాగుతుంది తప్ప ప్రజా సంక్షేమ పాలన ఎప్పుడు జరగ లేదని,అధికారం లో ఉన్న పార్టీ నాయకులు,ప్రతి నియోజక వర్గం లో ప్రతి జిల్లాల లో,వెయ్యిల కోట్ల రూపాల ఆస్తి ని,అక్రమం గా సంపాదించు కున్నారే తప్ప ప్రజల సంక్షేమము గురించి ఏనాడు కూడ ఆలోచించ లేదని హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, తెలిపారు. మునుగోడు బై ఎలక్షన్లో లో, కెసిఆర్ కమ్యూనిస్టు పార్టీ మద్దతు కోరి గెలిచినాక కమ్యూనిస్టు నాయకులను మోసం చేశారని వారి మద్దతు కావాలని కోరి, మోసం చేశాడని కమ్యూనిస్టు పార్టీ,బి విజయ సారథి జిల్లా కార్యదర్శి గారు ఈ సమావేశం లో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల. హరిప్రసాద్,మాట్లాడుతూ.,ప్రస్తుతం పాలకుర్తి నియోజక వర్గం లో, మంత్రి,కొన్ని వెయ్యిల కోట్ల రూపాయల డబ్బులు వందలేకురాల భూములను,అక్రమం గా సంపాదించు కున్నాడు తప్ప ప్రజల భగోగుల గురించి ఏనాడు ఆలోచించ లేదు, హనుమండ్ల.ఝాన్సీరెడ్డి-రాజేందర్ రెడ్డి లు ,1995 సం.కోటి రూపాయల ను ఆర్థిక సహాయం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి కి సహాయం గా అందించారు.స్థానికం గా ఉన్న తొర్రూర్ పట్టణము లో 1996 సం యాబై లక్ష ల భూ స్థలం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడ వారే స్థలము కొని ఆసుపత్రి ని ఏర్పాటు చేయించారు,ఇలా, ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ను రాజకీయం లోకి రాక ముందే చేస్తే,అధికారం లోకి వచ్చాక ఇంతకు మించి 100 రెట్లు ప్రజా సంక్షేమం కోసం తన జీవితాన్ని,తన సంపాదనంత వేచించడానికి కూడ వెనుకాడను అని తెలియ చేశారు.కార్యక్రమం లో %జూ×% తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు,జనగామ,జిల్లా,కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి,మాజీ ఎంఎల్ఎ,ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి,తొర్రూర్ మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్,దేవరుప్పుల మండల కార్యదర్శి ఎల్లయ్య,రాయపర్తి మండల కార్యదర్శి,రాజు,యాకయ్య,పాలకుర్తి మండల కార్యదర్శి బి ఎల్లయ్య,బికెఎంయు నాయకులు ఘనపురం లక్ష్మణ్, ఎఐటియుసి నాయకులు ఎ శ్రీనివాస్, మంగళపల్లి మల్లయ్య, యాదగిరిగౌడ్, పాపయ్యగౌడ్, ఆయా గ్రామాల కార్యదర్శులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కమలం గుర్తుకు ఓటేసి కష్టాలను అధిగమించండి

**బిజెపి అసెంబ్లీ అభ్యర్థి హుస్సేన్ నాయక్**
**బిఆర్ఎస్,కాంగ్రెస్ రెండు పార్టీలు తోడు దొంగలే**
**ప్రజలకు మేలు చేసింది చేసేది బిజెపి మాత్రమే**



నెల్లికుదురు నవంబర్ 17మేజర్ న్యూస్(సూర్య) ప్రజలందరూ కమలం గుర్తుకు ఓటు వేసి కష్టాలను అధిగమించాలని మానుకోటబిజెపి అసెంబ్లీ అభ్యర్థి జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని ధరావత్ తండా,రాజ్య తండా,బోటి మీద తండా,సంధ్య తండా,టీక్య తండా,వస్రాంతండా,దుర్గ భవాని తండాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి హుస్సేన్ నాయక్ ప్రచారం కొనసాగించారు.అనంతరంహుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో తండాలలో బీసీ రోడ్ల నుండి మొదలు పెడితే జాతీయ రహదారుల వరకుజాతీయ ఉపాధి హామీ పథకం,అనేక సంక్షేమ పథకాలుప్రవేశపెట్టి అభివృద్ధి చేసింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయితేమేమే అభివృద్ధి చేశాం మేము సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామంటూ ప్రజలను మోసపూరిత వాగ్దానం చేస్తూ మాబ్య పెడుతున్నారని అన్నారు.గడిచిన 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఒక కొత్త రేషన్ కార్డ్ అయిన అమలుపరిచారా అనిప్రశ్నించారు.టిఆర్ఎస్ అభ్యర్థి భూకబ్జాదారుడు,ప్రజల భూములు ఎలా కబ్జా చేయాలి అనేది మాత్రమే తెలుసని,ప్రజలకు అభివృద్ధి చేద్దామని ఆలోచన లేదనిఅన్నారు.ఒకవేళ కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బిఆర్ఎస్ పార్టీలోకి లాక్కుంటారనిఅన్నారు.ప్రజల కోసం ప్రజల వైపు నిలబడికొట్లాడినచరిత్ర తనదని,యువకులకు మద్యం అలవాటు చేసిమద్యం మత్తులో ఉంచేది శంకర్ నాయక్ అని అన్నారు.ఎవరు ఎన్ని అబద్ధపువాగ్దానాలు చేసిన మోసపోవద్దని మీరు బాగుపడాలంటే బిజెపి అధికారంలోకి రావాలని,ఆశీస్సులతో కచ్చితంగా అధికారంలోకి బిజెపి వస్తుందనిఆశాభావం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలోమదన్ లాల్ ,చందు రాజు యాదవ్,నల్లని పాపారావు,తాళ్లపల్లి వాసు గౌడ్,శివ సాయి గౌడ్, బోల్లెపల్లి రఘు,యుగేందర్,సురేందర్,దుస్స యాకయ్య, ముస్తఫా, భూక్య సుందర్,తదితరులు ఉన్నారు

## కొండంత బలంతో ప్రచారంలో దూసుకెళ్తున్న కోరం కనకయ్య

**గార్ల నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)**

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ పార్టీ వైయస్సార్ తెలంగాణ పార్టీ టీజీఎస్ పార్టీలు బలపరిచిన ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య శుక్రవారం మండల పరిధిలోని బాలాజీ తండా నగరం శేరిపురం మర్రిగూడెం అంకన్నగూడెం సీతంపేట చంద్రగిరి ముల్కనూరు దుబ్బగూడం ముల్కనూరు గుంపెల్లగూడ ఇంద్ర నగర్ కాలనీ సత్యనారాయణపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారం నిర్వహిస్తున్న గ్రామాలలో ఆయా గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా తరలివచ్చి హారతులు ఇస్తూ మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో అడుగడుగునా స్వాగతం నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను క్లుప్తంగా ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ వస్తే సామాన్య బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది ఆత్మబలితనాలు చేసుకోగా చెల్లించిన సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో తెలంగాణ రాష్ట్రం అవతరించిందని సామాన్య ప్రజలకు బడుగు బలహీన వర్గాల ప్రజలకు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీతంపేట గ్రామంలో మాజీ ఎంపీటీసీ యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ సీపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి వైఎస్ఆర్సిపి నాయకురాలు సుజాత మంగలాల్ సిపిఐ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ గార్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు సొసైటీ ఛైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ జెడ్పీటీసీ ఝాన్సీ సర్పంచులు బన్సీ లాల్ కుంతీ జానకీరాణి ఎంపీటీసీలు గుండె బోయిన నాగమణి బట్టు వెంకట్ లాల్,నాగరాజు,వెంకట్ లాల్,సీనియర్ నాయకులు తాళ్ళపల్లి కృష్ణ గౌడ్,షంశాధ్ భేగం,ఇందుర్తి వెంకట్ రెడ్డి,గుండా వెంకట్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్ భూక్యా నాగేశ్వరరావు పాషా అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బి.అర్.ఎస్ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది

**- కడియం శ్రీహరి...**



లింగాల గణపురం. నవంబర్ 17. మేజర్ న్యూస్ (సూర్య)

లింగాల గణపురం మండలం నెల్లుట్ల లోని భ్రమారాంభ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన మహిళా ఆత్మీయ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బి.అర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, యం.ఎల్.సి కడియం శ్రీహరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతివల సంక్షేమానికి అత్యద్భుత పథకాలను ప్రవేశపెట్టింది అన్నారు.కేసీఆర్ కిట్టు, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్, ఆసరా పింఛన్, ఆరోగ్య లక్ష్మి వంటి పథకాలు బి.అర్.ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందిస్తూ ఆర్థికంగా ఎదగడానికి తోడ్పాటును బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అందించింది అన్నారు.ఒంటరి మహిళలకు పింఛన్, మహిళలకు పోషకాహారం అందించే ఆరోగ్యలక్ష్మి, ప్రభుత్వ దవాఖానల్లో స్త్రీ వృద్ధులకు ఆసరా పింఛన్లు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ ఆడబిడ్డల కోసం బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి . కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య.ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి , జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి.మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచ్ స్వరూప భూపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వీరాస్వామి, గుర్రం బాలరాజు గౌడ్. వంగ నాగరాజు సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో నాగుల చవితి కోలాహలం

**ఘనంగా కార్తీక శుక్రవారం పూజలు**
**దీప దానాలు చేసిన మహిళలు**
**భారీగా తరలివచ్చిన భక్తులు**
**స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

గణపురం, నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తిక శుక్రవారం, నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నరేష్ కార్యక్రమాలను ప్రారంభించగా అనంతరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరించారు. శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు దీప దానాలు చేయడంతో పాటు నందీశ్వరుడు, తులసి, మేడీ, రావి ఉసిరి, మారేడు, నాగదేవుని, పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలు అందజేశారు. మొదటి కార్తీక శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు..



# నిబంధనలు పాటిస్తూ సజావుగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



**- ఎన్నికల సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకులు ఎస్. షణ్ముగ రాజన్, రాజేష్ కుమార్, అమిత్ ప్రతాప్ సింగ్...**

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)నిబంధనలు పాటిస్తూ సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్. షణ్ముగ రాజన్, ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్, ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ లు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో జరిగిన సమావేశంలో వారు వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్విని తానజీ వాఖడే తో కలిసి పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల లోపు ప్రచారం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా వేదికగా ఫేక్ న్యూస్ లు శాంతి భద్రతలను విఘాతం కలిగించే పోస్టులు పెట్టొద్దు అన్నారు. అలాంటి పోస్టులు పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సి విజిల్ ఆప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకోవాలని ఏమైనా ఫిర్యాదులు వచ్చిన గంట లోగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆర్ ఓ. అశ్విని తానజీ వాఖాడే మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 ప్రకారం అభ్యర్థులు విధిగా మూడు రకాల (ఏ,బి,సి)వ్యయ రిజిస్టర్లు నిర్వహించాల్సి ఉంటుందని, అట్టి రిజిస్టర్ లను ఈనెల 18, 22, 27 తేదీలలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో కేంద్ర వ్యయ పరిశీలకులు పరిశీలించి షాడో రిజిస్టర్ కు అభ్యర్థి నిర్వహిస్తున్న రిజిస్టర్ సరి పోల్చడం జరుగుతుందని, అభ్యర్థులు చేసే ఖర్చులను రేట్ చాట్ ప్రకారం లెక్కించడం జరుగుతుందని,ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 30 రోజుల లోగా జిల్లా ఎన్నికల అధికారి (డి ఈ ఓ)కు రిజిస్టర్ లు అందజేయాలని లేనిచో సెక్షన్10ఏ క్రింద అనర్హులు అవుతారన్నారు. పోలింగ్ నిర్వహణకు ముందు 48 గం. ముందే ప్రచారాన్ని ఆపివేయాలని,ఇట్టి కూలింగ్ పీరియడ్ లో ప్రచారం నిర్వహించకూడదని,అభ్యర్థులు 3 సార్లు ప్రింట్ మీడియా యందు %ఖత్వవషవసవత్ం% వివరాలు ప్రచురించాలని, అభ్యర్థి ఎన్నికల్లో 40 లక్షలకు మించి ఖర్చుచేయడానికి వీలులేదని, ఖర్చు పెట్టే ప్రతి రూపాయి రిజిస్టర్ లో నమోదు చేయాలనీ,ఇప్పటి వరకు వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లో సీ-విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని, వ్యయ రిజిస్టర్ ల సమర్పణ కు అభ్యర్థి తరపున ఏజెంట్ ను నియమించుకుని సమర్పించవచ్చునని, చేసే ఖర్చులు అభ్యర్థికి,పార్టీ కీ ఎలా వెళతాయని అంశం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు సంజీవరెడ్డి, రామిరెడ్డి, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ ఆఫీసర్ నాగ నారాయణ, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ విజయ్, పోటీలో ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా ఉండి కారును గెలిపిద్దాం...

**-ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్..**



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)నియోజకవర్గ ప్రజలంతా ఒక్కటిగా ఉండి అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రిని, మునుపెన్నడూ లేని విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి పట్టం కట్టాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు..వరంగల్ 40డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో ఉర్సు లోని కార్పొరేటర్ నివాసంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్,మాజీ ఎమ్మెల్యే దోనపూడి రమేష్ బాబు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఈగ మల్లేశం మాజీ గ్రంథాలయ చైర్మన్ పోల నటరాజ్ హాజరయ్యారుఈ సందర్భంగా అతిథులందరు మాట్లాడుతూ...కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం ఎంతో గోసలు పడ్డదని తెలంగాణ అభివృద్ధికి నోచుకోకుండా మన నీళ్లు నిధులు కాంగ్రెస్ పాలకులు దోచుకున్నారని కెసిఆర్ నాయకత్వన పోరాడి తెలంగాణ తెచ్చుకున్నాక టిఆర్ఎస్ సర్కారు ఏర్పాటు జరిగిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని కేసీఆర్ సంక్షేమం లేని ఇల్లు నేడు తెలంగాణలో లేదని వారి నాయకత్వం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ 4100 కోట్లతో గొప్పగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమం మన నాయకులు కార్యకర్తలు అందరూ సమన్వయంతో ప్రజలకు కులంకశంగా వివరించి ఓట్లు అభ్యర్థించాలి ప్రతిపక్షాలకు చెప్పుకోవడానికి ఏమీ లేదు కానీ మనకు చేసింది చెప్పుకుంటే చాలు ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తూ మనల్ని బదనాం చేయాలని ప్రయత్నం చేస్తుంటారు కార్యకర్తలు అందరూ వాటన్నింటిని తిప్పి కొట్టాలి డివిజన్ నాయకులంతా కొత్త పాత బేధం లేకుండా సమన్వయంతో పనిచేసి కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే నరేందర్ గెలుపుకు కృషి చేయాలని కారు కేసీఆర్ గెలిస్తేనే తెలంగాణ ప్రశాంతంగా ఉంటుందని కార్యకర్తలందరూ నడుం బిగించి గులాబీ సర్కారు హ్యాట్రిక్ కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపళ్ళ రవితో పాటు 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మారవి,డివిజన్ అధ్యక్షుడు విజయ్, డివిజన్ ఇంచార్జ్ వోగిలి శెట్టి అనిల్,ఎర కోటేశ్వర,అరెల్లి రవి,కోరే కృష్ణ, వనం కుమార్, మరుపల్ల గౌతమ్,ఎలుగొండ రవి, వంగరి సురేష్, సంజీవరావు, సాంబయ్య,రాజన్ బాబు,దేవా నందు, మోహన్,రమేష్, రవి, సంభశివుడు, నర్సింహ,రాము,నర్సింగం,నవీన్,రాజు,సంపత్, సలీమ్, చంద్రకళ, వహిదా,అస్మా, ప్రమీల,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి

**మెరుగైన వైద్యం లక్ష్యంగా పనిచేయాలి**

**ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 17 (మేజర్ న్యూస్)**



జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వెల్నెస్ సెంటర్లను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య పరిశీలించారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సూచికల ప్రకారం ప్రతి ఆరోగ్య కేంద్రం హాస్పిటల్స్, ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రవేట్ హాస్పిటల్ కి ధీటుగా ఉండాలనే ఉద్దేశంతో భారతదేశ వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా 2013లో ప్రవేశ పెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో 2018 నుండి ఎన్క్వాష్ కార్యక్రమం ఉదృతంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు ములుగు జిల్లాలో ఏదిరా, తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఎన్క్వాష్లో సర్టిఫై అయినవి. ఇంకా కూడా ములుగు జిల్లాలో ఆరోగ్య కేంద్రాలను ఇన్క్వాస్ సర్టిఫికెట్ కొరకై ప్రపోజల్ పెట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డిఎంఎంహెచ్ఓ, డిక్యుఎం లను ఆదేశించగా శుక్రవారం వెంకటాపూర్, ములుగు, గోవిందరావుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జాకారం, మేడారం హెల్త్ వెల్నెస్ సెంటర్లను పరిశీలించి ఎంక్వస్ ప్రపోజల్ కు సంబంధించి అన్ని విషయాలను సంబంధిత మెడికల్ ఆఫీసర్స్ కి ఎం ఎల్.హెచ్.పి.ఎస్ కి కులంకుషంగా డిక్యుఎం డాక్టర్ భాను ప్రకాష్ వివరించారు. ఒక పది రోజుల్లో చెప్పిన విధంగా డిఎంఎండి జో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్ రాయినిగూడెం, డాక్టర్ శ్రీకాంత్ వెంకటాపూర్ డాక్టర్స్ గోవిందరావుపేట్ డిపిఓ సరిత, ఎంఎల్ హెచ్ పీస్ జాకారం, మేడారంలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకోవడంలో యువత సత్తా చాటాలి






**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 17,మేజర్ న్యూస్ (సూర్య):** ఓటు హక్కు వినియోగించుకోవడంలో యువత ప్రతిభ కనబరచాలని 100% నమోదు చేసి సత్తా చాటాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో భారత ఎన్నికల సంఘం మాదేశాల మేరకు ఓటర్ల అవగాహన చైతన్య కార్యక్రమంను పురస్కరించుకొని చేపడుతున్న స్వీప్ ప్రచార కార్యక్రమం లో భాగంగా యువతను ఉత్తేజపరిచేందుకు పలు క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొని యువత తో కబడ్డీ క్రీడలో పాల్గొని ఉత్తేజ పరిచారు. యువత క్రీడలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో అంతకంటే ఓటు హక్కు వినియోగించుకోవడం భాధ్యత తో కూడుకున్నదన్నారు. సమాజ చైతన్యానికి, నవసమాజ పునర్నిర్మాణం కు ఓటు హక్కు వినియోగించుకోవడం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలియని వారందరికీ చెప్పాలని 100 శాతం ఓటుహక్కు వినియోగించుకునేలా యువత భాధ్యత తీసుకోవాలన్నారు. యువత తో ప్రజాస్వామ్యం విలువలను కాపాడతామని నిస్వార్థంగా ఈ మహాయజ్ఞంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ కుమార్, యువత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

## బిఆర్ఎస్ కు ఓటు వేసి వినయ్ భాస్కర్ ను గెలిపించండి

**ఇంటింటికి ప్రచారంలో దాస్యం రేవతి భాస్కర్**

వరంగల్ పశ్చిమ, మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అడ్వకేట్స్ కాలనీలోని అపార్ట్మెంట్స్ లలో ఇంటింటి ప్రచారాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి దాస్యం రేవతి భాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే దాస్యం వినయ్ భాస్కర్ ను గెలిపించాలని అన్నారు. ఒక్కసారి ఓటేస్తే ఐదు సంవత్సరాలు మీకు సేవకుడిగా పని చేసే వినయ్ భాస్కర్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల వల్ల దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉందని, బిఆర్ఎస్ పార్టీని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినయ్ భాస్కర్ ను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింట ప్రచారంలో మహిళలు సైతం మేము సైతం వినయన్న కు బాసటగా నిలుస్తామని ప్రతిమభూనారు. కార్యక్రమంలో 31 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొడిసెట్టి అనిల్ కుమార్, బిఆర్ఎస్ కంటెస్టెంట్ కార్పొరేటర్ చంద్రకళ, మధు, జూకంటి రాము,లక్ష్మణ్, కేశవరెడ్డి, శోభారాణి, రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారం ఏదైన 24 గంటల ముందు అనుమతి తప్పనిసరి..



## 169 మంది ఓటర్లు ఇంటి వద్ద ఉండే ఓటు వేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి

### జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 17 (మేజర్ న్యూస్)**

అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రచారం కోసం ఎన్నికల అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాల్సిందేనని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అసేంబ్లి ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎవరైనసరే, వారి ఎన్నికల ప్రచారం కొరకు వాహనం, మైక్ ల ఏర్పాటు, బహిరంగ సభ నిర్వహించిన, ఇంటింటి ప్రచారంను ఒక వ్యక్తి నిర్వహించిన ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా 24 గంటల ముందు ఎన్నికల అధికారుల అనుమతిని తప్పనిసరిగా పొందాల్సిందేనని స్పష్టంచేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘంచే వారిపై నియోజక వర్గ రిటర్నింగ్ అధికారికి తెలియపరుచవచ్చని తెలిపారు. ఫారం 12డి క్రింద 80 సంవత్సరాలు పైబడ్డ, పిడబ్ల్యూడి 169 ఓటర్లకు ఇంటి వద్ద నుండే ఓటు వేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో ముందుగా ఓటు వేసే సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటి వద్ద నుండే ఓటు వేసే సందర్భంలో అన్ని పార్టీల నాయకులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గోనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారిఓటుహక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో విద్యా, ఉద్యోగం కొరకు వెళ్లిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం లేదని, వారు పోలింగ్ రోజు నేరుగా వారిపొలింగ్ కేంద్రానికి వెళ్లిమాత్రమే వారి ఓటుహక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, నిజాయితిగా, శాంతిపూర్వకంగా నిర్వహించడంతో పాటు ఓటింగ్ శాతాన్ని పెంచడంలో బాగంగా ఎన్నికల సంఘం జారీచేసే ఆదేశాలను అందరు తప్పకపాటించాల్సిందేనని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిబంధనలను ప్రతిఒక్కరు పాటించాల్సిందేనని, పార్టీల ప్రచారాల అనుమతులను సువిధ ఫోర్టల్ ద్వారా
రిటర్నింగ్ అధికారి రాతపూర్వకంగా అందించిన వాటిని స్వీకరించి అదేరోజు వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫ్రీ అండ్ ఫేయిర్ ఎన్నికలు జరగడంలో బాగంగా జిల్లాలో ఎక్కడ అక్రమంగా మద్యం పంపిణి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతొందని, అదేవిధంగా బెల్ట్ షాపులను మూసివేయించడం జరిగిందని, ఇంకా ఎక్కడైన బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నంట్లు గాని, ఎన్నికల నిబంధనలను ఉలంఘించినట్లు గుర్తిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. సి-విజిల్ యాప్ ను ఉపయోగించి ఎన్నికల్లో
జరిగే అక్రమాలను, ఉల్లంఘన లను తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంగం సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు



**రాయపర్తి (మేజర్ న్యూస్ సూర్య) నవంబర్ 17**

మండలం లోని సూర్య తండా, ఏకే తండా లో సహకార సంఘం సొసైటీ అధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఈఓ సోమిరెడ్డి,కంప్యూటర్ ఆపరేటర్ ఐత మల్లేష్ సూర్య తండా సెంటర్ ఇంఛార్జి మునావత్ శంకర్ నాయక్ ఏకే తండా ఇంఛార్జి వెంకన్న రైతులు శ్రీను,రాంచందర్,దేవేందర్,కిషన్ తదితరులు పాల్గొన్నారు

# నాన్న ను గెలిపిస్తే మీ ఇంటికి సేవకుడు గా పని చేస్తాడు

### స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతాడు

### కడియం శ్రీహరి కూతురు కావ్య



జనగామ బ్యూరో నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య
నీతి నిజాయితీకి మారుపేరు మా నాన్న కడియం శ్రీహరిని గెలిపిస్తే మీ ఇంటికి సేవకుడిగా పని చేస్తారని బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందజేస్తారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ లో కడియం శ్రీహరి గెలిపించుకోవడం ద్వారా రాష్ట్రంలోనే ఈ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుకోవాలని కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అభివృద్ధి కి పర్యాయపదాలుగా ఉన్న సిద్దిపేట, సిరిసిల్లలకు ధీటుగా ఘనపూర్ ను నిలబెట్టాలంటే ఇక్కడ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలి వద్ద మహిళలను ఉద్దేశించి కావ్య మాట్లాడుతూ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితిని గెలిపించుకోవటం ప్రజల లక్ష్యమని ఈ లక్ష్యాన్ని చేరుకుంటే సంక్షేమం పదిలంగా ప్రజల ముంగిట ఉంటాదని డాక్టర్ కావ్య వివరించారు. కడియం కావ్య వెంట బి.ఆర్.ఎస్ మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు బసవగాని శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి గవ్వల మల్లేశం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి, నాయకులు భాగ్య,దూసరి గణపతి కేమీడీ యాదగిరి లింగాల సింధు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ నియోజకవర్గ పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

జనగామ ప్రతినిధి మేజర్ న్యూస్( సూర్య ) :జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జనగామ నియోజకవర్గ పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు (ర్యాండమైజేషన్) జనరల్ అబ్జర్వర్ కె. రాజమణి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య లు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్ విధానం ద్వారా కేటాయించడం జరిగింది,జనగామ నియోజకవర్గంలో బరిలో ఉన్న అభ్యర్థులు (19) మంది ఉన్నందున ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎం గోడౌన్ లో నుండి అదనంగా (347) బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరిగిందని ఎన్నికల అధికారి శివలింగయ్య తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్, రాజకీయ పార్టీ ప్రతినిధులు కాంగ్రెస్ ఉడత రవి, బిఆర్ఎస్ రావెల రవి, బిజెపి విజయభాస్కర్, సిపిఎం జె.ప్రకాష్ , కలెక్టరేట్ ఏవో పి.రవీందర్, ఈడీఎం దుర్గారావు, తాహసిల్దార్ మహిపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# కొమ్మూరి గెలుపు కోరుతూ మహిళ కాంగ్రెస్ అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం



జనగామ ప్రతినిధి మేజర్ న్యూస్( సూర్య):జనగామ పట్టణం 29వ వార్డులో మహిళ కాంగ్రెస్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి భార్య కొమ్మూరి అరుణ వారితో పాటు జనగామ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, చెంచరపు బుచ్చిరెడ్డి, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకరి నిర్మల, 17%ష్ట్ర% వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత, జనగామ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని జయ, 9%ష్ట్ర% వార్డు మహిళ కాంగ్రెస్ అధ్యక్షరాలు మునిబేగం, బ్రాహ్మణపల్లి రమేష్, చింతకింది నరేష్, అక్కల ప్రవీణ్, గూడూరు రాజు,శివ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతా

### జనగామ జిల్లా సిపిఎం కార్యదర్శి, ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి

**నర్మెట నవంబర్ 17 మేజర్ న్యూస్ ( సూర్య)**

విద్యా, వైద్యం ,ఇండ్లు, ఇండ్ల స్థలాలు ,భూ పోరాటాలు రైతన్న సమస్యలు, వృత్తిదారులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరంపోరాడుతానని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని జనగాం జిల్లా సిపిఎం కార్యదర్శి జనగాం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి అన్నారు. శుక్రవారంఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం హామీలను మరిచి పేదలు ఉపయోగించే నిత్యవసర సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ,ఎరువుల ధరలు అధికంగా పెంచడంతోపాటు జీఎస్టీ పేరుతో ప్రజలపై అధిక భారాలు మోపిందనిఅన్నారు. నీళ్లు నిధులు నియమాకాలు లక్ష్యంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి తెలంగాణ సెంటిమెంట్ ను ప్రజలపై రుద్ది పాలన సాగిస్తూ కాలరాస్తుందని, ధనిక రాష్ట్రంగాఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిందని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతునని, ఎమ్మెల్యే గెలిపిస్తే నియోజవర్గానికి అభివృద్ధి చేస్తానని, ఎన్నికలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి ప్రజ్ఞాపూర%శీ% నర్సింహులు ,మండల ఇంచార్జి చందు నాయక్, భవాని, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుస్తుంది.. ప్రజా ప్రభుత్వం వస్తుంది..

- తెలంగాణలో బీఆర్ఎస్ అవినీతి పాలన
- కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల కు పైగా అవినీతి
- బీఆర్ఎస్ చేసిన అవినీతిని కక్కిస్తాం
- బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం లు ఒక్కటే
- చేతిగుర్తుకు ఓటు వేసి మాధవరెడ్డిని గెలిపించండి
- కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ
- రోడ్ షో కు హాజరైనా ఆశేష జనవాహిని, ట్రాఫిక్ జామ్







నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ): దొరల తెలంగాణ కాదు ప్రజల తెలంగాణ కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించండని జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ అన్నారు.శుక్రవారం పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప టెంపుల్ వద్ద నుండి వరంగల్ కూడలి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన రోడ్ షో కార్నర్ మీటింగ్ లో పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు శ్రీమతి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే ఈ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్ష నెరవేరకపోగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేదని, కాలేశ్వరంలో 1 లక్ష 35 వేల కోట్ల రూపాయలు వృథా అయ్యాయని, గ్రూప్ పరీక్షల్లో పేపర్ లీక్ తో పాటు రద్దు కావడం జరిగిందని, ఈ రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని అన్నారు.బీ ఆర్ ఎస్ చేసిన అవినీతి ధనాన్ని కక్కించి ప్రజల బ్యాంక్ అకౌంట్ లో వేస్తామని అన్నారు.బిజెపి , బీఆర్ఎస్, ఎంఐఎం మూడు ఒక్కటేనని, అవిభక్త కవలలనీ ఆ ముగ్గురిలో ఎవరికి ఓటు వేసినా ఒక్కటేనని,ఇక్కడ రాష్ట్రాన్ని అక్కడ దేశాన్ని అప్పుల పాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ లో బీ ఆర్ ఎస్ కు బీజేపీ సహకరిస్తే, ఎంపీల కోసం బీజేపీ కి బీఆర్ ఎస్ సహకారం అందిస్తున్నాయని అన్నారు.అందుకే ప్రజా ప్రభుత్వం రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి నర్సంపేట లో మాధవరెడ్డిని గెలిపించాలని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగానే ప్రతిరోజు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేస్తామని, స్థానిక సంస్థ ల్లో మహిళలకు రిజర్వేషన్లను పెంచుతామని అన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీ అయినా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెల రూ.2500,రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం లో భాగంగా ప్రతీ ఏటా రైతులకు,కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి రూ.15,000,రూ.12,000 వ్యవసాయ కూలీలకు, వరి పంటకు క్వింటాల్ కు రూ.500 బోనస్,గృహ జ్యోతి పథకం ద్వారాప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు,ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం తో పాటు ఐదు లక్షల రూపాయల ఇల్లు నిర్మాణం,యువ వికాసం పథకం లో భాగంగావిద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు,ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు,బీడీ కార్మికులు,ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4,000 పింఛన్,పేదలకు 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా వంటి పథకాలను ప్రజలకు
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం రోజునే క్యాబినెట్ తో సంతకం చేసి అమలు చేస్తామని అన్నారు. వారి వెంట జాతీయ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, రావడం జరిగింది, రాహుల్ గాంధీ మాటలను ఎఐసిసి ప్రొఫెషనల్ కమిటీ సెక్రెటరీ పులి అనిల్ కుమార్ అనువాదం చేశారు. ఈ కార్యక్రమంలో

జాతీయ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు,ప్రొఫెసర్ కోదండరాం, న్యాయవాది అంబటి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , మహబూబాద్ నియోజకవర్గ అభ్యర్థి మురళి నాయక్ ,పిసిసి సభ్యులు ఇనుగాల వెంకటరామిరెడ్డి, యూత్ సెక్రెటరీ సాగరిక రావు,జిల్లా కిసాన్ సెల్ ప్రెసిడెంట్ బొంపల్లి దేవేందర్రావు, నియోజకవర్గ కన్వీనర్ తక్కల పెల్లి రవీందర్రావు ,పీ సీసీ సభ్యులు పెండెం రామానంద్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓడిసీఎంఎస్ మాజీ చైర్మన్ బీరం సంజీవరెడ్డి,పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, సిపిఐ నాయకులు అక్కపెల్లి రమేష్ పంజల రమేష్,మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి, ఆరు మండలాల అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు వెళ్లి వస్తూ తిరిగి రాని లోకాలకు

రేగొండ సమీపంలో రోడ్డు ప్రమాదం
అదుపుతప్పి చెట్టు ను ఢీకొన్న కారు
ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిలి
ఇద్దరికి తీవ్ర గాయాలు మరో నలుగురికి
స్వల్ప గాయాలు
ఇరు కుటుంబాల్లోనూ విషాదం







**భూపాలపల్లి రూరల్ (రేగొండ) నవంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య :** స్నేహితులు వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తూ ప్రమాదవశాత్తు కారు చెట్టు ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శుక్రవారం రేగొండలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గోరి కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన రఘుసల బాబురావు కుమారుని వివాహానికి గురువారం మొగుళ్ళ పల్లి మండలానికి ఏర్టిగా వాహనంలో 8 మంది స్నేహితులు కలిసి వెళ్లారు. వివాహ వేడుకకు హాజరై తిరిగి రాత్రి 10 గంటల సమయంలో గోరుకొత్తపల్లికి వస్తుండగా రేగొండ శివారులో మూలమలుపు వద్ద అదుపుతప్పి న ఏర్టిగా వాహనం చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గోరికొత్త పల్లి మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన పూజారి సునీత సదానందం లకుమరుడు పవన్ కళ్యాణ్ (24) టేకుమట్ల మండలం సుబ్బక్క పల్లి గ్రామానికి చెందిన చింతల లావణ్య ఓదెలు
పేద కుమారుడు సాయి కిరణ్ (23)లు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన నితిన్, బూర్గుమ్మల్ల గ్రామానికి చెందిన గిరి కత్తుల శరత్ లకు తీవ్ర గాయాలు కాగా ఎంజిఎంకు తరలించారు. మిగతా నలుగురికి స్వల్ప గాయాలు కాగా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా వాహనంలో ఉన్న ఎనిమిది మంది పెల్లి కొడుకుకు ఇంటర్, డిగ్రీ స్నేహితులని తెలిపారు. మృతుడు పవన్ కళ్యాణ్ హనుమకొండలో డిగ్రీ చదువుతుండగా, చింతల సాయి కిరణ్ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడని తెలిపారు. సంఘటన స్థలానికి రేగొండ ఎస్సై నానిగంటి శ్రీకాంత్ రెడ్డి చేరుకొని వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. స్నేహితుని వివాహానికి వెళ్లి ఇద్దరి యువకులు మృత్యువాత చెందడంతో ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.